శ్రీయంత్ర రహస్యాలు

1. యంత్రమంటే ఏమిటి?

యంత్ర శబ్దం 'యమ్' అనే ధాతువునుండి యేర్పడింది. ఈ ధాతువునకు వ్యతిరేకమైన దిశలో చుట్టబడినది అని అర్థం యంత్రం రహస్యమయమైన శక్తుల భాండారం అంటే ఒక నిధిగా దానిని మనం పేర్కొనవచ్చు. వాంఛితమైన ప్రతిమ (అంటే విగ్రహం) మనకు లభ్యం కానప్పుడు దాని స్థానంలో యంత్రాన్నే ఇష్ట దైవంగా ఉంచి పూజించవచ్చునని శ్రీదేవీభాగవతం చెబుతోంది.

Su-Ram

యంత్రానికి పూజ చేయకుండా దేవతలు ప్రసన్నులు కారు. ఈ విషయాన్ని మనకు శాస్త్రకారులు అనేక విధాలుగా వివరించారు

ప్రపంచంలోని సభ్య సమాజాలన్నింటిలో ఏదోరూపంలో యంత్రతంత్రాలమీద, తాయెత్తులమీద ఏదో ఒక పద్ధతిలో విశ్వాసం ఉంది. వ్యాధులు, ప్రకృతి వైపరీత్యాలు, దయ్యాలు మొదలైన వాటిద్వారా జరిగే కనికట్టులు, మాయలు ఇత్యాది మంత్ర తంత్రాలను దూరంగా ఉంచదానికి పారద్రోలదానికి తరచు ప్రజలు తాయెత్తులను (యంత్రాలను) మెడలో వేసుకోవడమో లేదా జబ్బకు కట్టుకోవడమో చేస్తూంటారు.

జంత్రం అనే శబ్దం యంత్రానికి వికృతరూపం. పంజాబీ వాడుక భాషలో మంత్రాన్ని 'మంతర్' అని జంత్రాన్ని 'జంతర్' అని అంటారు దీన్నే ఉర్దూ భాషలో మహమ్మదీయులు 'తావీజు' అని అంటారు

చారిత్రక దృష్టితో చూసినట్లయితే ప్రాచీన కాలంనుండీ ప్రజలు తాయెత్తులను ధరిస్తూ వస్తున్నట్లు తెలుస్తోంది. 'భగవంతుడు' అనే శబ్దంతోకూడా పరిచయం లేని రోజుల్లో ఆదిమానవుడికి సూర్యకాంతి మొదలు, ఆకాశంలో మెరుపు మెరవటం, తుఫాన్లు, వర్షాలు, వ్యాధుల వరకూ జరిగే ప్రతి సంఘటన వింతగా అద్భుతంగా ఒక కనికట్టుగా గోచరించేది. అతడు ఈ విధమైన కనికట్టుయొక్క దుష్ప్రభావం నుండి

SARASWATI ... VIJAYAWADA

భయపడుతూనే దానినుండి బయటపడాలనుకొనేవాడు. ఆ పరిస్థితుల్లో అతడు కేవలం తనని తానే కాకుండా తన భార్య, బిడ్డలు, ఇతర సహచరవర్గాన్నికూడా అన్ని విధాలా ప్రకృతి ప్రకోపాలనుండి, అశుభాలకు సంబంధించిన భయాలనుండి రక్షించాలని తలచేవాడు.

మానవునిలో భగవంతుణ్ణి గురించిన విజ్ఞానం పెరిగాక అతడు ప్రకృతిలో సంభవించే ప్రతి అద్భుతకార్యమూ భగవత్కృతమైన అద్భుతంగానే భావించేవాడు. అయినప్పటికీ అతడు తాయెత్తులను, యంత్రాలను పైన పేర్కొన్న కారణాల వల్లనే ధరిస్తున్నాడు అనగా ఏదోఒక దుష్టప్రభావంనుండి తనని రక్షించుకునేందుకే తావీజులు మొదలైనవాటిని ధరిస్తున్నాడన్నమాట. ప్రాచీనకాలంలో తాయెత్తులకు ఆకార ప్రాకారాలేవీ ఉండేవికావు ఏదో ఒకరంగులో ఉండే రాతిముక్కనో, విత్తనాన్నో, వేరునో, ఫలాన్నో తన వద్ద ఉంచుకొని దానికారణంగా తన కుటుంబం, పశువులు, మొదలైనవి సురక్షితంగా ఉండాలని తలచేవాడు. అప్పట్లో మానవుడు తాయెత్తులను మెడలో వేసుకోవడంకాని, ముంజేతికి ధరించడంగాని చేసేవాడుకాదు. మృగచర్మంతో చేసిన వస్త్రాల్లో కూరటంగాని, లేదా గుహల్లో దాచటంగాని చేసేవాడు. విత్తనాలను, రాళ్ళను పొడవాటి గడ్డిపోచలకు దండగుచ్చి మెడలో ధరించడం మొదలుపెట్టినప్పటినుండీ తాయెత్తులు ఒంటిమీద ధరించడం అనే ఆచారం వ్యవహారంలోనికి వచ్చి ఉండవచ్చు.

ఆంగ్లభాషలో తాయెత్తును 'యామెలెట్' అని పిలుస్తారు. ఇది లాటిన్ శబ్దం 'ఎమ్యులేటమ్' నుండి ఏర్పడింది. ఎమ్యులేటమ్ 'సైక్లామెన్' అనే పేరుగల ఒక మొక్కయొక్క అపభ్రంశ స్వరూపము. దీనిని రోమ్‌వాసులు తమ ఇండ్లలో ఉంచుకొనేవారు. దానివల్ల విషపూరితమైన మందులు ప్రభావరహితమవుతాయని వారి విశ్వాసం.

ప్రాచీనకాలంనుండీ తాయెత్తులు రెండువిధాలుగా ఉండేవి. ఒకటి వ్యక్తిగతంగా వాడుకొనేవి. వీటిని వ్యక్తులు శరీరంమీద ధరిస్తారు. రెండవరకం సాధారణమైనవి. అనగా వ్యక్తులు ఇంటిగోడలకు కట్టడం; గ్రామంయొక్క పొలిమేరల్లో, నాలుగురోడ్ల కూడళ్ళలో పాతిపెట్టడం చేస్తూంటారు. యంత్రాలను రాళ్ళతో, పుల్లలతో, ఎముకలతో, లోహాలతో, ఏనుగు దంతాలతో, గవ్వలతో, చర్మంతో, పాము కుబుసంతో తయారుచేస్తారు. జంతువులయొక్క చర్మంనుండి తీసిన ముక్కలతో, మానవశరీర భాగాలతో, చేతివేళ్ళతో, చేతి ఐదుకీళ్ళ సమూహంతో కూడా తాయెత్తులను తయారుచేస్తారు చాలాచోట్ల తాయెత్తులమీద మంత్రతంత్రాలకు సంబంధించిన మంత్రాలు లేదా చిత్రాలు ఉంటాయి.

ఖనిజాలకు సంబంధించిన విజ్ఞానం పెరిగాక మానవులు రాగి, ఇత్తడి, ఇనుము, బంగారము, వెండి మొదలైన లోహాలతో యంత్రాలను తయారుచేయడం ప్రారంభించారు మొదట్లో అయితే ఏవస్తువుతో లేదా ఏ లోహంతో యంత్రాన్ని తయారు చేశారో ఆ వస్తువును బట్టి, లోహాన్ని బట్టి యంత్రప్రభావం ఉంటుందని భావించేవారు తర్వాత కాలంలో తాయెత్తుల మహిమ లిఖించిన మంత్రాన్నిబట్టి లేదా గీసిన చిత్రాన్ని బట్టి ఉంటుందని గ్రహించి యంత్రాల శక్తికి మంత్రమే అసలు కారణంగా తెలుసుకో నారంభించారు కాబట్టి తాయెత్తు నిర్జీవవస్తువువలె తన పని తాను చేసుకుపోతూంటుంది పూర్వకాలంలో కూడా యంత్రం లేదా తాయెత్తుల కట్టే పూజారులు, భూతవైద్యులు వాటి పై ఊదుతూ మంత్రాలను ఉచ్చరించేవారు. ఈ కారణంగా తాయెత్తుకు మహిమ పెరుగు తుందని భావించేవారు

మొసపుటేమియా వాసులకు మూడువేల సంవత్సరాలకు పూర్వమే ఈ యంత్ర తంత్రాలమీద అపార విశ్వాసం ఉండేది. ఈజిప్టు ప్రజలలాగానే వీరుకూడా మానవుని చేతికి వశీకరణశక్తిని పరమేశ్వరుడే ప్రసాదించాడని భావించేవారు. భగవంతుణ్ణే ఒక ఐంద్రజాలకునిగా నమ్మేవారు ఇలాంటి నమ్మకమే బాబిలోనియా, ఈజిప్టు దేశస్థుల ప్రాచీన సంస్కృతిలో కూడా కనబడుతుంది.

Su-Kam

ప్రాచీన ఈజిప్టు దేశస్థులు తాయెత్తుల్ని శరీరంపై ధరించకుండా మిక్కిలి మక్కువతో ఇళ్ళలోనే ఉంచుకొనేవారు. ఈజిప్టు పిరమిడ్లలో, దేవాలయాల్లో అక్కడ ఉంచే మృత దేహాలతో కూడా తాయెత్తుల్ని ఉంచేవారు యంత్రాలను లేదా తాయెత్తుల్ని అనేక రకాలైన రాళ్ళతో, కర్రలతో, రాగి, వెండి, బంగారం వంటి లోహాల మిశ్రధాతువులతో, ఏనుగు దంతాలతో, ఎముక ముక్కలతో, గవ్వలతో, మైనంతో, చెట్టు బెరళ్ళతో తయారుచేస్తూ ఉండేవారు. ఈజిప్టు రాజకుటుంబీకులు 'ఆంఖ్' అనే పేరుతో యంత్రాలను ధరించేవారు. ఇది ఆంగ్ల అక్షరం 'T' లాగా ఉంటుంది ఈ 'T' ఆకారంలో ఉండే యంత్రం దీర్ఘకాలిక జీవనాన్ని సూచిస్తున్నట్లు భావించేవారు. ఈజిప్షియన్లు మృతవ్యక్తుల దేహాలను 'మమ్మీ' లుగా తయారు చేశాక వాటి గుండెలదగ్గర చచ్చిన పేడపురుగును ఒక తాయెత్తు లాగానే ఉంచేవారు అందుచేతనే ఆ దేశస్థులు పేడపురుగుల్ని మిక్కిలి పవిత్రమైనవానిగా భావించేవారు.

ఇథియోపియాతో సహా అన్ని దేశాల్లోను యేసుక్రీస్తు కాలంనుండీ 'క్రాస్' (లేదా క్రీస్తును బలిగొన్న స్తంభము)ను అన్నిటికన్న ఉత్తమమైన యంత్రంగా (తాయెత్తుగా)

భావిస్తూ వచ్చారు. క్రైస్తవులు నేటికీ ఈ మతానికి సంబంధించిన సాధువుల పేర్లతో, గుర్తులతో తాయెత్తులను, యంత్రాలను, పతకాలను ధరిస్తున్నారు.

మొదటి ప్రపంచ యుద్ధకాలంలోను, రెండవ ప్రపంచ యుద్ధకాలంలోను కూడా సైనికులు, సైనికాధికారులు, పైలట్లు, ఈతగాళ్ళు, సొరంగాలను త్రవ్వేవారు అందరూ కూడా తావీజులు ధరిస్తూ ఉండేవారు. ఈ యంత్రాల మహిమను విశ్వసించేవారి సంఖ్య ఈనాటికీ సన్నగిల్లటం లేదు సరికదా, రాబోయే కాలంలోకూడా వారి సంఖ్యాబలం మరింత పె రిగే సూచనలు కనబడుతున్నాయి.

ఒకసారి నోబెల్ పురస్కార గ్రహీత, ప్రఖ్యాత వైద్యుడు నెల్సుబోర్న్ Niels Bhor (1885-1962) ఇంటిముందు గుర్రాలపై ఉంచే ఫిరంగి ఉండటంచూసి ఆయన మిత్రులు ఆశ్చర్యంతో ఆయనను 'అయ్యా! మీరూ మూఢనమ్మకాలను నమ్మేవాళ్ళలో చేరిపోయారా ఏమిటి?' అని ప్రశ్నించారు అప్పుడు ఆయన సవినయంగా 'నేను మూఢవిశ్వాసాలను విశ్వసించేవాడిని అయినా కాకున్నా మంత్రించిన యంత్రాలను, తాయెత్తుల్ని నమ్మినా నమ్మకపోయినా తేడా ఏమీ లేదు. కాని ఈ ఫిరంగి నాయింటిముందు కట్టిపడేసినప్పటి నుండి నాకు బోలెడు విశ్రాంతి, సౌఖ్యం లభిస్తోంది.' అని బదులుపలికి నమ్మకానికి మూఢత్వం లేదనిపించాడు

Su-Kam

ప్రపంచంలోని అతి ప్రాచీనమైన హిందుసంస్కృతికి చెందిన వైదిక సాహిత్యంలో యంత్రాలకి సంబంధించిన సశాస్త్రీయమైన విషయాలు విస్తృతంగా విశదీకరిస్తూ కనిపిస్తాయి. 'యమనాత్ త్రాయత ఇతి యంత్రమ్' (బాధలనుండి రక్షించేది) అనే అర్థం నిర్వచనం విశేషార్థాన్ని వివరిస్తోంది. సకల దుఃఖాలను నివారణ చేస్తుంది గనకనే యంత్రం అంటారని ఆగమ శాస్త్రజ్ఞులు నిర్వచించారు

శ్రీదేవీభాగవతంలో అర్చాప్రతిమ అలభ్యస్థితిలో యంత్రాన్నే ఇష్టదేవతా స్వరూపంగా పేర్కొంటూ చెప్పిన విషయం ఇలా ఉంది :

అర్చాభావే తథా యంత్రమ్ (3/26/21)

ఇంకా 'నారదపురాణం'లో ఈ విషయాన్నే మరింత బలపరుస్తూ యంత్రాన్ని విష్ణు ప్రతిమతో సమానమైనదిగా పేర్కొంది.

ఆపోఽగ్ని హృదయం చక్రం విష్ణోః క్షేత్ర-సముద్భవమ్।
యంత్రంచ ప్రతిమా స్థాన మర్చనే సర్వదా హరేః॥

అనగా "జలం, అగ్ని, హృదయం, చక్రం, విష్ణు క్షేత్రంలో ఉద్భవించిన వస్తువులు యంత్రము అన్నీ విష్ణు ప్రతిమతో సమానంగా సదా పూజనీయస్థానాలు" అని అర్థము.

'గౌతమీయ యంత్రము' అనే గ్రంధంకూడా ఈ విషయాన్నే చెప్పింది

సాలగ్రామే గణౌ యంత్రే ప్రతిమా మండలేషు చ ।
నిత్యం పూజా హరే: కార్యా న తు కేవలభూతయే ॥

ఈ ప్రమాణాన్ని బట్టి సాలగ్రామశిలాఖండం, మణి, మండలం, స్వతస్సిద్ధంగా ఉన్న శిల అన్నీ యంత్రాల వరుసలోనే నిలుస్తాయి

'యంత్రాన్ని పూజించకుండా దేవతలు ప్రసన్నులు కారు' అనే విషయం కూడా ఇతరత్ర స్పష్టంగా నిర్దేశింపబడింది. మనకు నివసించడానికి నివాసస్థలం యిల్లు ఉన్నట్లుగానే దేవతలకు నివాసయోగ్యమైన గృహం యంత్రం అంటే దేవతానివాస స్థానం యంత్రమన్నమాట

నిజానికి యంత్రాన్ని 'దేవనగరం' అనీ, 'దేవతావాసస్థాన'మనీ , గృహమని చెప్పడం యంత్రాన్ని ఉత్తమంగా నిర్వచించడమే అవుతుంది ఈ గృహం కేవలం గృహం మాత్రమే కాదు ఒక దృఢమైన దుర్గంగా, పెట్టని కోటగా ఉండి మనల్ని రక్షిస్తుంది దీనిలో తమతమ స్థానాలు, దిశలు, మండలాలు, కోణాలు మొదలైనవాటికి సంబంధించిన అధిపతులు పూర్ణరూపంలో సాదరంగా ఆహ్వానింపబడి పూజలందుకొంటారు వారు యంత్రంయొక్క ప్రధాన అధిష్ఠాన దేవత యొక్క ఆజ్ఞలను గ్రహించి, తమ తమ స్థానాలలో రక్షకోసంగా నియుక్తులవుతారు

Su-Kam

ఈవిధంగా యంత్రస్థమైన సమస్త దేవతా పరివారమూ యంత్రాన్ని ధరించిన సాధకుని రక్షణకు, కార్యసిద్ధికి ఎల్లవేళలా సహాయకమవుతారు.

మంత్రాలవలెనే యంత్రాలను కూడా సిద్ధి చేయాల్సి ఉంటుంది. సిద్ధిచేసిన యంత్రాలను పూజించడం, ధరించడం, ప్రతిష్ఠించడం, పంచోపచారపూజ మొదలైన ప్రక్రియలన్నీ పరిపూర్ణ ఫలితాల నిస్తాయి. యంత్రాన్ని అనేక శక్తులతో నిండిన భాండాగారంగా ఒక శక్తిమంతమైన 'క్యాప్సూల్' గా మనం పేర్కొనవచ్చు. ఈవిధంగా యంత్రం అత్యున్నతస్థానంలో ఉంటుంది. మంత్రతంత్రాలు దానికి సాధక తత్త్వాలుగా ఉంటాయి. మంత్రము, తంత్రము, సిద్ధి ఈ మూడూ కలసి సాధకుని కోరికలను నెరవేరుస్తాయి.

కేవలం మంత్రాన్ని ఒక కాగితంమీద లిఖించినంత మాత్రాననే అది సిద్ధిపొందుటకు ఉపయోగపడదు. అలాగే ఏ యంత్రాన్నైనా కాగితంమీదగానీ, లోహంమీద గానీ లిఖించినంతమాత్రంచేతనే అది సిద్ధిపొంది మన కోరికలు నెరవేర్చదు. కాబట్టి యంత్రశక్తిని పరిపూర్ణంగా పొందటానికి ఒక శుభముహూర్తంలో యంత్ర నిర్మాణం

చేపట్టాలి. ప్రాణప్రతిష్ఠ చేసి నిర్దిష్ట మంత్రాలద్వారా, పూజావిధానం ద్వారా ఆ యంత్రాన్ని సిద్ధి చేయాల్సి ఉంటుంది. అప్పుడే యంత్రం మనకు కావలసిన ఫలితాల నిస్తుంది ఈ రోజుల్లో రోడ్డు ప్రక్కన అమ్మే యంత్రాలూ, శాస్త్రజ్ఞానం లేని వ్యక్తుల ద్వారా సృష్టింపబడుతున్న యంత్రవిషయకమైన సాహిత్యమూ యంత్రశక్తిని దిగజారుస్తున్నాయి

ఈ గ్రంథంలో శాస్త్రీయ నేపథ్యంలో అసలైన యంత్రాల వివరణ ఇవ్వబడుతుంది (అలాంటివాటిలో సౌందర్యలహరిలోని యంత్రాత్మక ప్రయోగాలకు సంబంధించిన అత్యంత గోపనీయ విషయాలను పాఠకులకు అందజేయడం జరుగుతోంది) ఇంకా ఇతరమైన అనేక ఉపయోగకరమైన యంత్రాలను గురించిన ప్రామాణిక సమాచారం కూడా ఇందులో వివరించడం జరిగింది

2. యంత్రాల వల్ల ప్రయోజనాలు

అద్భుత విద్యలలో యంత్రం యొక్క స్థానం విశిష్టమైనది. అత్యున్నతమైనది యంత్ర, తంత్రాలు సాధకతత్త్వాలుగా భావింపబడతాయి యంత్రం సర్వసిద్ధులకు ముఖద్వారం దేవతలకు ఆవాసగృహం. దీనిలో తమతమ స్థానాలలో, దిశలలో, మండలాలలో, కోణాలలో ఆయా అధిపతులు వ్యవస్థీకరింపబడి ఆహ్వానితులై విరాజిల్లుతూ ఉంటారు. యంత్రం యొక్క మధ్యలో ఉన్నత సింహాసనం మీద ప్రధాన అధిష్ఠాన దేవత ప్రాణప్రతిష్ఠ చేయబడి పూజలు అందుకొంటూ ఉంటుంది. యంత్రం మంత్రంయొక్క నిర్మాణాత్మకమైన శరీరం. దీనిలో అనుష్ఠించాల్సిన కర్మకాండయొక్క సంపూర్ణ ప్రక్రియ ననుసరించి సమర్థంగా సరియైన రీతిలో కూర్చబడి ఉంటుంది. ఇది ఎలాగంటే ఒక చిత్రపటంలో భవన నిర్మాణం కూర్చినట్లు, ఒక విత్తనంలో వృక్షం దాగి ఉన్నట్లు యంత్రంలో అంతా దాగి ఉంటుంది. యంత్రాలలో క్లిష్టమైన యంత్రాలు కూడా ఉంటాయి. ఇవి ఆవరణపూజల ద్వారా వశీకృతమై ఉంటాయి. వీటికి భిన్నంగా మరికొన్ని శక్తిమంతమైన యంత్రాలు కూడా ఉంటాయి. ఈ యంత్రాల ద్వారా దర్శనమాత్రం చేతనే వ్యక్తిగత అభీష్టాలను నెరవేర్చుకొనవచ్చు శ్రీయంత్రం, గాయత్రీయంత్రం, స్వర్ణాకర్షక యంత్రం, భైరవ యంత్రం, మొదలైన యంత్రాలు ఈ కోవకు చెందినవి. వీటిని దర్శన మాత్రంచేతనే శుభఫలదాయక యంత్రాలుగా పేర్కొన్నారు

'అంకసిద్ధి' పొందిన యంత్రాలు కూడా కొన్ని ఉంటాయి. మంత్రాలు లేకుండా సమకూడే యంత్రాలు కొన్ని ఉంటాయి వీటి ఫలితాలు ఆశ్చర్యజనకంగా ఉంటాయి

సిద్ధపురుషులైనవారు యంత్రాల మాధ్యమంతో ఆశ్చర్యజనకమైన కార్యాలను చేసి చూపిస్తారు. అలాంటి మంత్రాలలో పంచదశి మంత్రాన్ని సర్వోన్నతమైనదిగా తీసుకోవచ్చు

మంత్రంలో వలెనే యంత్రంలోకూడా అనంతశక్తుల భాండారం ఉంటుందన్న విషయాన్ని మనం ఇక్కడ పిండితార్థంగా చెప్పవచ్చు

3. వివిధ ఆకృతులలో యంత్రాలు

యంత్రాలు అనేకం ఉన్నట్లుగానే వాటి ఆకృతులు కూడా అనేకం ఉన్నాయి యంత్రాలు ఎన్ని విధాలు ఉన్నాయో వివేచన చేస్తూ వాటి ఆకారాలు ఎలా ఉండాలో కూడా నిర్దేశించారు ఆ విషయాలను ఇక్కడ మనం విస్తారంగా పరిశీలిద్దాం!

ముఖ్యంగా యంత్రాల ఆకృతులు 'పూజ' కోసం 'ప్రయోగ' సంబంధంగా రెండు విధాలుగా సమకూర్చుతారు పూజనీయమైన యంత్రాల ఆకృతులను గురించిన విశేషాలు మనకు శాస్త్రాలలో లభిస్తాయి. వాటిలో –

1. భూపృష్ఠం 2. మేరుపృష్ఠం 3.పాతాలం 4.మేరుప్రస్తారం 5.కూర్మపృష్ఠం అనే యంత్రాలు ఇప్పుడు మనకు లభిస్తున్నాయి. వాటి విశేషాలు పరిశీలిద్దాం.

భూపృష్ఠ యంత్రాలు

'భూపృష్ఠం' అంటే 'సమతలమైన భూభాగం' అని అర్థం అనగా భూపృష్ఠ యంత్రాలన్ని సమతలంగా ఉండే వస్తువుమీద యంత్రంగా చెక్కి తయారు చేస్తారన్నమాట. ఈ ఆకృతి యంత్రాలు ఏవస్తువుమీదనైనా తయారు చేయవచ్చు ఇవి రెండు రకాలుగా ఉంటాయి.

అ) రేఖలు, రంగులు మంత్రాలు, బీజాక్షరాలు మొదలైనవన్నీ యంత్రాధార మీద ఉండి పైకి వెల్లడియై (చెక్కినట్లు) కనిపిస్తాయి.

ఆ) పైన పేర్కొన్న విషయాలన్నీ యంత్రంమీదే ఉంటాయి.

రెంటిలో విషయాలు అన్నీ యంత్రాలమీదే ఉంటాయి.

మేరుపృష్ఠ యంత్రాలు

ఈ ఆకృతి వస్తువుల ఆకారము మేరు పర్వతంలాగా ఉన్నతంగా క్రమంగా శిఖరంవైపు సాగుతున్నట్లుగా అంటే పర్వతాకారంగా ఉంటుంది. అంతిమభాగంలో శిఖరం ఉండి అది మొనదేలి ఉంటుంది. క్రిందిభాగం వెడల్పుగా మధ్యభాగంనుండి సన్నగా

ఉంటుంది దీనిలోకూడా 1 రేఖాది విషయాలు చెక్కబడి పైకి వెల్లడియై ఉంటాయి

2 కొన్నింటిలో స్వయంగా వాటిమీదే ఉంటాయి

పాతాల యంత్రాలు

ఈ యంత్రం మేరుపృష్ఠ యంత్రం తిరగేసినట్లుగా ఉండి చిన్న గిన్నెలాగా ఉంటుంది

మేరుప్రస్తార యంత్రాలు

పైన పేర్కొన్న మేరుపృష్ఠంలోని రేఖాదులు చెక్కబడి గాని, స్వయంగా ఉన్నట్లుగాని ఉండి యంత్రాకృతిలో కొంత కత్తిరించినట్లు ఉంటుంది. యంత్రంయొక్క విడిభాగము కత్తిరించినట్లు ఉండి ఉపరితలం యొక్క ఆకారం తాబేటి వీపులాగా (కూర్మపృష్ఠంలాగా) కనిపిస్తుంది.

కూర్మపృష్ఠ యంత్రాలు

వీటి ఆకృతి శిఖరరహితమైన మేరు యంత్రంలాగా ఉండి పోతపోసినట్లు ఉంటుంది క్రిందిభాగం చతురస్రంగా పైభాగం కూర్మపృష్ఠం (తాబేటి వీపులాగా) ఉంటుంది ఇవేకాకుండా ఇంకా అనేక యంత్రాలు వివిధమైన ఆకృతులలో పోతపోయబడి యంత్రతంత్రాలతో అగుపిస్తాయి. Su-Kam

మెడలో ధరించే గొలుసులో ఉంచుకొనే 'పెండ్యులమ్' త్రికోణాకృతిలో, స్వస్తిక్ ఆకారంలో, తమలపాకు ఆకారంలో, తయారుచేస్తారు మరికొన్ని యంత్రాలకు ఒక నిశ్చిత రీతిలో ఒక ఆసనాన్ని సమకూర్చి దానిమీదనే యంత్రాన్ని నిర్మిస్తారు

ఈ యంత్రాల నిర్మాణమంతా భిన్నభిన్న ఫలితాలను దృష్టిలో ఉంచుకొని జరుగుతుంది. వీటికి సంబంధించిన విజ్ఞానమంతా గురుపరంపరగా వచ్చినప్పుడే అది విశేషంగా రాణిస్తుంది

విష్ణుః శివః సురజ్యేష్ఠో మనుశ్చంద్రో ధనాధిపః,
లోపాముద్రా తథాగస్త్యః స్కందః కుసుమసాయకః.
సురాధీశో రౌహిణేయో దత్తాత్రేయో మహామునిః,
దుర్వాసా ఇతి విఖ్యాతా ఏతే ముఖ్య ఉపాసకాః.

– మానసోల్లాసము

4. యంత్రాలు - తత్త్వాలు

పంచతత్త్వాలతో కూడిన యంత్రాలు - వాటి ఫలితాలు

రేఖాయంత్రాలు, అంకయంత్రాలు రెండింటిలో పృధ్వి, జలం, అగ్ని, వాయువు, ఆకాశానికి సంబంధించిన పంచతత్త్వాలు సమ్మిళితం చేయబడతాయి వీటిలో పృధ్వి, జలం, అగ్నికి సంబంధించిన రేఖలు స్పష్టంగా తెలుస్తాయి పృధ్వికి సంబంధించిన రేఖలు చతురస్రంగా చతుష్కోణాత్మకంగా ఉంటాయి జలానికి సంబంధించిన రేఖలు గుండ్రంగా వృత్తాకారంగా సూచింపబడతాయి అగ్నికి సంబంధించిన రేఖలు త్రికోణాకృతిలో ఉంటాయి వరుణరేఖలు త్రివృత్తంగా, మూడున్నర ఆవర్తాలతో లిఖిస్తారు అప్పుడు త్రివలయాకార కుండలినీ స్వరూపం యేర్పడుతుంది

త్రికోణం ఊర్థ్వముఖంగా ఉంటే శివుణ్ణి సూచిస్తుంది అదే త్రికోణం అధోముఖంగా ఉంటే అది భగవతి పార్వతిని సూచిస్తుంది

పంచదశీ యంత్రంలోకూడా ఈ తత్త్వాలు మనకు కనిపిస్తాయి ఈ తత్త్వాలకు

Su-Kam

సంబంధించిన ఆకారంలో రేఖలు లేకపోయినప్పటికీ సంఖ్యలకు సంబంధించిన ప్రణాళిక వాటి తత్త్వాలను సూచిస్తుంది కాబట్టి పైన పేర్కొన్న తత్త్వోపాసనతో లభించే ఫలితాలు ఈ క్రిందివిధంగా ఉంటాయి.

1. పృథ్వీతత్త్వం: స్థిరత్వాన్ని, ధైర్యాన్ని, ఉత్సాహాన్ని, ఆలోచనను, భౌతిక సుఖాలను, సాఫల్యాన్ని ప్రసాదిస్తుంది.
2 జలతత్త్వం . చాంచలాన్ని, స్నిగ్ధతను, గౌరవాన్ని, ప్రేమను, సంతోషాన్ని, వివేకాన్ని ప్రసాదిస్తుంది
3. అగ్నితత్త్వం శీఘ్రతను, ఉద్వేగాన్నీ, క్లేశాన్ని, హానిని, అసఫలతను, వినాశాన్ని కలిగిస్తుంది ఉగ్రకర్మల ప్రవృత్తికి దోహదం చేస్తుంది
4. వాయుతత్త్వం మతిభ్రంశాన్ని (పిచ్చి), అవివేకాన్ని, అపకీర్తిని, దు:ఖాన్ని, గౌరవాన్ని, మూర్ఖత్వాన్ని, అజ్ఞానాన్ని పెంపొందించడంలో సహాయకారి అవుతుంది
5. ఆకాశతత్త్వం ఆధ్యాత్మికమైన ప్రేమకు, వైరాగ్యానికి, గహనచింతనకు, మననానికి, అధ్యయనానికి, ఏకాంతానికి ప్రతీక. ఈ తత్త్వాల ఫలితాలలో న్యూనాధిక్యత కలుగుతుంది. అలాగే కర్మదృష్టితో దీనిని ఉపయోగిస్తారు

ఈ తత్త్వాలకు ఆకృతులు నిర్దేశితమై వాటికి సంబంధించిన బీజాక్షరాలు కూడా ఆయా తత్త్వాలకు సంబంధించినవై లిఖింపబడినపుడు ఆయంత్రసిద్ధి అచిరకాలంలోనే సిద్ధిస్తుంది. శాస్త్రీయ జ్ఞానంవైపు బుద్ధి పెట్టగల వ్యక్తులకోసం స్వరాలు, వ్యంజనాలకు సంబంధించిన తత్త్వాలను ఈ క్రింద పొందుపరుస్తున్నాను

పృధ్వీతత్త్వానికి సంబంధించిన వర్ణాలు (అక్షరాలు) : ఉ, ఊ, ఓ, గ, జ, ఢ, ద, బ, ల.

జలతత్త్వానికి సంబంధించిన వర్ణాలు ఔ, ఘ, ఝ, ద, ధ, భ, వ, స

అగ్నితత్త్వానికి సంబంధించిన వర్ణాలు ఇ, ఈ, ఐ, ఖ, ఛ, ర, ధ, ఫ, ర

వాయుతత్త్వానికి సంబంధించిన వర్ణాలు అ, ఆ, ఏ, క, చ, ట, త, ప, య, ష

ఆకాశతత్త్వానికి సంబంధించిన వర్ణాలు అః, అం, డ, న్య, ణ, న, మ, శ, హ

సిద్ధమాతృకలు లేదా వర్ణమాల యొక్క విస్తృతినిబట్టి మంత్రరాశి అంతా నిర్మితమౌతుంది కాబట్టి శాస్త్రాలలో నిర్దేశించినట్లు ముందుగా మాతృకలైన వర్ణాల ఉపాసన చేయాలి దీనివల్ల మంత్రసిద్ధికి కావలసిన సహకారం లభిస్తుంది ఈవిధంగా సంఖ్యల సాధనతోపాటు యంత్రగతమైన రేఖలయొక్క లేఖనరూపమైన సాధనకూడా చేయబడుతుంది

Su-Kam

అంకెలసంఖ్య వర్ణమాలలోని అక్షరాలయొక్క క్రమానుగత గణనంవల్ల ఏర్పడుతుంది. అనగా అ–1, ఆ–2, ఇ–3, ఈ–4.. ఈ విధమైన గణనం వల్ల అంకయంత్రాలలోని అంకెలను కలిపిజూసినట్లయితే ఆ యంత్రంలోని మంత్రం ఆవిర్భవిస్తుంది. ఇది గురువులు చెప్పిన మాట

ఏ సాధన అయినా ఏదో ఒక అంగంతో పరిసమాప్తం కాదు ఈ విషయాన్ని విస్మరించరాదు అయితే దానికోసం ఏయే అంగాలు అవశ్యకమని చెప్పబడ్డాయో, వాటిని సంపూర్ణంగా సాధించటంకోసం పట్టుదల కలిగి ఉండాలి. కొద్ది అపవాదాలను మినహాయిస్తే అన్నిసాధనల్లో పరిపూర్ణత సాధించాకనే సాధన ప్రారంభిస్తే అది నిర్విఘ్నంగా సమాప్తమవుతుంది.

బాలార్కకోటి రుచిరాం స్ఫటికాక్షమాలాం.
కోదండ మిక్షు జనితం స్మరపంచబాణాన్.
విద్యాంచ హస్త కమలైర్దధతీం త్రినేత్రాం.
ధ్యాయే త్సమస్త జననీం నవచంద్ర చూడామ్.

- కామరాజ మాతృకాన్యాసము

5. అంక యంత్రాల మహిమా విశిష్టతలు

అంకయంత్రాలకు సహజంగానే విశేష మహిమ ఉంది అంకవిజ్ఞానంలో సంఖ్యల మాధ్యమంతో కఠినకార్యసిద్ధి కలగటం గమనించబడింది అంకయంత్రాలలో 15నుండి సుమారు 10,00,000 వరకూ అంకెలు ఉంటాయి ప్రాచీన శాస్త్రాలలో పేర్కొన్న మహత్త్వాన్ని ఈ విధంగా సంగ్రహించి చెప్పవచ్చు.

1 పదిహేనవ అంకయంత్రం (15) ఇది అన్నిరకాల సిద్ధులను ప్రసాదించే యంత్రంగా పేర్కొనబడింది ఈ యంత్రం అంకయంత్రాలలో 'యంత్రరాజం'గా కూడా కీర్తించబడింది

2. పదహారవ అంకయంత్రం (16). దీనివల్ల చోరభయం తొలగిపోతుంది

3 19వ అంకయంత్రం(19). ఈయంత్రం ద్వారా ధాన్యనికి సంబంధించిన పురుగులనుండి నివారణ పొందవచ్చు.

4 ఇరవైయవ అంకయంత్రం (20) ఈ యంత్రాన్ని లిఖించి దగ్గర ఉంచు కొన్నట్లయితే సకల భయాలు తొలగుతాయి

Su-Kam

5. 24వ అంకయంత్రం(24) ఈ యంత్రంవల్ల శరాఘాతం నుండి తప్పించుకోవచ్చు అనగా ఎక్కుపెట్టిన బాణం గురితప్పుతుంది.

6. 28వ అంకయంత్రం(28) ఇది రోగభయాలను దూరం చేస్తుంది

7. 28వ అంకయంత్రం (28)· ఇది శాకిన్యాది పిశాచబాధలను తొలగిస్తుంది

8. 32వ అంకయంత్రం (32) : ఈ యంత్రాన్ని పుత్ర ప్రసవకాలంలో ఉపయోగించినట్లయితే సుఖప్రసవం కలుగుతుంది.

9 34వ అంకయంత్రం (34) ఈ యంత్రాన్ని దేవధ్వజంమీద లిఖిస్తే శుభప్రాప్తి. పరయంత్ర భయం ఉన్నట్లయితే దానిని ఈ యంత్రాన్ని ధరించటం ద్వారా తొలగించుకోవచ్చు ఇంటి వెలుపలి గోడ మీద ఈ యంత్రాన్ని రచిస్తే అవమానభయం ఉండదు. గాలిదయ్యము, శాకిన్యాది పిశాచాల ప్రభావం తగ్గి పలాయనం చిత్తగిస్తాయి.

10. 36వ అంకయంత్రం (36)· క్రయవిక్రయాలలో ఈ యంత్రాన్ని వద్ద ఉంచుకొని పని ప్రారంభిస్తే సత్వర కార్యసిద్ధి.

11. 40వ అంకయంత్రం (40) : ఈ యంత్రము శిరోవేదనను నివారించు కొనవచ్చు శత్రువు పాదాక్రాంతుడవుతాడు. ఇంటా బయటా గౌరవసిద్ధి, సన్మానము లభిస్తుంది.

12. 50వ అంకయంత్రం (50) : ఈ యంత్రంలో పిల్లల ఏడ్పును (బాల రోదనాన్ని) నివారించవచ్చు.

13. 56వ అంకయంత్రం (56) ఇతరులను ఈ యంత్రంతో మోహింప జేసుకొనవచ్చు మన్మధకార్యాలలో విశేష ఫలప్రదము.

14 62వ అంకయంత్రం (62) ఈ యంత్రంద్వారా గొడ్రాలు తన గర్భాన్ని నిలుపుకోవచ్చు.(వంధ్యస్త్రీల గర్భం ఈ యంత్రం ద్వారా నిలుస్తుంది)

15 64వ అంకయంత్రం (64) ఈ యంత్ర మహిమ విశేషమైనది. మార్గమధ్యంలో కలిగే సర్పభయమును ఇది తొలగిస్తుంది. వైరభయం, శాకినీఢాకిన్యాది, పిశాచభయం మొదలైన భయాలన్నింటి నుంచి ఈ యంత్రం ధరించినవారిని రక్షిస్తుంది

16. 70వ అంకయంత్రం . ఈ యంత్రధారణవల్ల కీర్తిప్రతిష్ఠలు వృద్ధి పొందుతాయి. ఉన్నతమైన హోదా లభిస్తుంది.

17. 72వ అంకయంత్రం : భూతప్రేతభయం తొలగి రణరంగంలో విజయసిద్ధి కలుగుతుంది

18. 78వ అంకయంత్రం : ఇది సర్వశుభాలను కలిగిస్తుంది సకల కష్టాలను తొలగిస్తుంది

19. 80వ అంకయంత్రం :సేవాఫలం దీనిద్వారా సంప్రాప్తిస్తుంది

20. 85 అంకయంత్రం(85) మార్గమధ్యంలో కలిగే భయాలు దీనివల్ల తొలగిపోతాయి.

21. 90వ అంకయంత్రం : ఈ యంత్రం ఉండటంవల్ల ఏ దొంగ మన ఇంట దొంగతనం చెయ్యలేడు.

22. 100వ అంకయంత్రం (100) . ఈ యంత్రం సర్వకామనసిద్ధిని కలిగిస్తుంది

23. 120వ అంకయంత్రం (120) : విశేష ఫలప్రదమైన ఈ యంత్రం సుఖప్రసవానికి బాగా ఉపయోగపడుతుంది ప్రసవవేదన తొలగుతుంది

24. 126వ అంకయంత్రం (126) : గర్భవిచ్ఛిత్తికి దీనిని ఉపయోగించవచ్చు.

25. 152వ అంకయంత్రం (152) ఈ యంత్రాన్ని జలంతో కడిగి ఆ జలంతో ముఖం కడుక్కుంటే సౌభ్రాత్రం, స్నేహం వర్ధిల్లుతాయి. అన్న, చెల్లెళ్ళమధ్య ప్రేమాభిమానాలు వృద్ధి పొందుతాయి. తోబుట్టువులు మధ్య అనురాగం పెరుగుతుంది.

26 170వ అంకయంత్రం (170) ఈ యంత్రమహిమ విశిష్టమైనది

27. 172వ అంకయంత్రం (172) ఈ యంత్రం వల్ల పుత్రలాభంతోపాటు [illegible] వీడిపోతాయి

28 రెండువందల అంకయంత్రం (200) వ్యాపారస్థలంలో దుకాణం వెలుపలి గోడమీద లేదా ఇతరత్రా మంగళప్రదమైన చోట దీనిని లిఖిస్తే వ్యాపారాభివృద్ధి కలుగుతుంది.

29. మూడువందల యంత్రం (300) దీనివల్ల స్త్రీ పురుషుల మధ్య అనురాగం పెరుగుతుంది సడలిన ప్రేమలు మళ్ళీ చక్కబడతాయి కూడా

30. నాలుగువందల యంత్రం(400) : ఈ యంత్రం వల్ల గృహంలో ఏవిధమైన భయమూ ఉండదు. పొలంలో ఈ యంత్రాన్ని లిఖించినా లేదా లిఖించిన యంత్రాన్ని ఉంచినా ధాన్యోత్పత్తి విశేషంగా ఉంటుంది.

31. ఐదువందల యంత్రము (500) ఈ యంత్రంవల్ల స్త్రీలు గర్భవతులై సత్సంతానాన్ని పొందుతారు. పురుషులు ధరిస్తే ఉత్తమ సంతతిని బడయగలరు

32. ఆరువందల యంత్రము (600) ఈ యంత్రం సుఖసంపదలను సంప్రాప్తింప జేస్తుంది.

33. ఏడువందల యంత్రం (700) Su-Ksm ఈ యంత్రం వల్ల తగాదాలు, కలహాలలో విజయం పొందవచ్చు.

34. తొమ్మిదివందల యంత్రం (900) : ప్రయాణాలలో ఈ యంత్రం ధరించడం ద్వారా భయరహితులు అవుతారు చోరభయం కూడా ఉండదు

35. వెయ్యవ యంత్రం (1000) · దీనివల్ల పరాజయంగాని, పరాభవంగాని ఉండదు. ఈ యంత్రాన్ని ధరించినవాడు సర్వత్ర కార్యసిద్ధిని పొందుతారు.

36. పదకొండువందల అంకయంత్రం (1100) : ఈ యంత్రం వల్ల దుష్టాత్మలు కలిగించే భయక్లేశాలు తొలగిపోతాయి

37. పన్నెండువందల అంకయంత్రం (1200) ఈ యంత్రం కారాగారాన్నుండి విముక్తి కలిగిస్తుంది.

38. యాభైవేల అంకయంత్రం (50,000) · ఈ యంత్రం రాజసన్మానాన్ని ప్రసాదిస్తుంది ఏవిధమైన కష్టమైనా తొలగిపోతుంది

39. పదిలక్షల పది అంకయంత్రం (10,10,000) దీనివల్ల ప్రయాణాల్లో మార్గమధ్యంలో కలిగే చోరభయం ఉండదు.

ఈవిధంగా చూస్తే ఆయా యంత్రాలు ఆయా ఫలితాలు నందించటాన్ని మనం గమనించవచ్చు. రేఖామాత్రంగా పైన పేర్కొనటం జరిగింది.

6.యంత్రాల సంఖ్యలు - వాటి దేవతలు

ఒకటి నుండి తొమ్మిది వరకూ గల సంఖ్యలకు సంబంధించిన దేవతలు సూచి, వాటి దిక్కులను క్రమంగా ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చు

1వ	సంఖ్యకు	దేవత	సూర్యుడు	దిక్కు	తూర్పుదిశ
2	”	”	భువనేశ్వరి	”	నైఋతిదిశ
3.	”	”	గణపతి	”	ఉత్తరదిశ
4	”	”	హనుమంతుడు	”	వాయవ్యదిశ
5.	”	”	విష్ణుమూర్తి	”	పశ్చిమదిశ
6	”	”	కార్తవీర్యుడు	”	ఆగ్నేయదిశ
7	”	”	కాళికాదేవి	”	దక్షిణదిశ
8	”	”	భైరవుడు	”	ఈశాన్యదిశ
9	”	”	భైరవి	”	పశ్చిమదిశ

Su-Kam

7. యంత్రలేఖనంలో పాటించాల్సిన నియమాలు

యంత్రలేఖనంలో ఒక విషయం బాగా గుర్తుంచుకోవాలి ఏ మంత్రమైన చెక్కినట్లుగా ఉండరాదు. యంత్రానికి సంబంధించిన అన్నిరేఖలూ ధరాతలంనుండి ఉబ్బెత్తుగా వచ్చినట్లుగా ఉండాలి చెక్కబడిన రేఖలు దారిద్ర్యాన్ని తెచ్చిపెడతాయి గనక తగిన జాగ్రత్త తీసుకోవాలి.

యంత్ర లేఖనానికి ఉపయోగించే లోహాలలో రాగి అన్నిటికన్నా శ్రేష్ఠమైనదిగా భావిస్తారు

లక్ష్మీకటాక్షసిద్ధికి, ధనప్రాప్తికి, ఐశ్వర్యసిద్ధికి తయారుచేసే యంత్రాలు బంగారంతో గాని, వెండితోగాని తయారుచేయాలి శాస్త్రకారులు బంగారాన్ని, వెండిని లక్ష్మీనివాస స్థానాలుగా పేర్కొన్నారు అందువల్లనే కనకధారాయంత్రం, శ్రీయంత్రం, లక్ష్మీయంత్రం, లక్ష్మీగణేశ యంత్రం మొదలైన యంత్రాలన్నింటికి తరచుగా బంగారాన్ని, వెండినే ఉపయోగించాలి ఈ లోహాలతో తయారు చేసే యంత్రాలలోనే లక్ష్మీదేవి యొక్క ప్రాణప్రతిష్ఠ చేయడం జరుగుతుంది

త్రిలోహాలు - వివరణ

త్రిలోహాలతో తయారుచేసిన ఉంగరాలు, యంత్రాలు అద్భుతంగా ఉంటాయి త్రిలోహయంత్రాలలో పది గురివెందగింజపట్టు బంగారం, 12 గురివెంద గింజల ఎత్తు వెండి, 16 గురివెందగింజల ఎత్తు రాగిని ఉపయోగిస్తారు ఈ పరిమాణాలలో తయారుచేసిన యంత్రాలు, ఉంగరాలు కేవలం "రవిప్రష్య" సంయోగంతో తయారుచేస్తారు. త్రిలోహనిర్మితమైన యంత్రాలు, ఉంగరాలు ధరించటంవల్ల దారిద్ర్యం తొలగి ఋణబాధలు తీరుతాయి. ఇటువంటి త్రిలోహపు ఉంగరాల ధారణవల్ల ఆకర్షణ పెరుగుతుంది. అందుకే వీటిని 'తాంత్రికయంత్రాలు' అని కూడా అంటారు

లోహాల మీదనే కాకుండా భూర్జపత్రాలు, పరిశుభ్రమైన తెల్లని కాగితాలమీద కూడా యంత్రాలను లిఖిస్తారు. ఈవిధమైన యంత్రలేఖనానికి సంబంధించు శాస్త్రాలలో 1. పంచగంధ 2. అష్టగంధ 3 గంధత్రయ విధానాలు ఉల్లేఖించబడ్డాయి వాటి వివరణ ఈక్రిందివిధంగా ఉంటుంది

1. గంధత్రయ విధానం · ఈ విధానంలో 1 సింధూరం 2 పసుపు 3 కుంకుమ ఉపయోగిస్తారు. సాధారణమైన నీళ్ళు వాడకుండా దానికి బదులుగా పవిత్ర గంగాజలాన్నిగాని, గులాబీనీరును గాని, అత్తరునుగాని వాడతారు. ఆకర్షణకు, వంశస్థమైన, ఇతర ప్రశస్త కార్యాలకు దీనిని ఉపయోగిస్తారు మరణం, ఉచ్చాటన, విద్వేషం వంటి అన్యనీచకార్యాలలో శ్మశాన భస్మం, శ్మశానాలలో లభించే బొగ్గు, రక్తం, జిల్లేదుపాలు వినియోగిస్తారు.

2. పంచగంధ విధానం · 1.కుంకుమపువ్వు 2 కస్తూరి 3. కర్పూరం 4 చందనం 5. గోరోచనం ఈ ఐదు వస్తువుల మిశ్రమంతో పంచగంధాన్ని తయారుచేస్తారు

3. అష్టగంధం : 1 అగరు 2 తగరం 3. గోరోచనం 4. కస్తూరి 5 చందనం 6. సింధూరం 7. ఎర్ర చందనం 8. కుంకుమపువ్వు ఈ ఎనిమిదింటిని ఒక కల్వంలో వేసి బాగుగా నూరి సిరాలాంటి రసాన్ని తయారుచేసుకోవాలి.

ప్రతి యంత్రలేఖనంలో 'లేఖని' యొక్క ఆవశ్యకత ఉంటుంది ఈ లేఖిని ముఖ్యంగా దానిమ్మ, మల్లె చెట్టునుండి గ్రహిస్తారు అలాగే బంగారం, వెండి, రాగి వంటి లోహాలతో ఇతర ధాతువులతో తయారుచేసిన పొడుగాటి చువ్వను కూడా మంత్రలేఖినిగా ఉపయోగిస్తారు. దీనిలో కూడా ప్రక్రియను బట్టి వేప, మామిడి, జిల్లేదులను, పక్షి ఈకలను, వృక్షాలముళ్ళను యంత్రలేఖనంలో 'లేఖిని'గా ఉపయోగిస్తారు వీటికి సంబంధించిన విశేష చర్చ ఆయా యంత్రాలతోపాటుగా ఉంటుంది

యంత్రలేఖనంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

యంత్రలేఖన సమయంలో కలం లేదా లేఖిని విరిగిపోవడం ఆగిపోవడం జరిగితే అది అపశకున మవుతుంది. కాబట్టి పూర్తి జాగ్రత్త వహించాలి.

ఈరోజుల్లో హోల్డరు, పాళీలతో ఉండే పెన్నుల వాడకం అధికం ఉంది. కాబట్టి అలాంటి పెన్నులు వాడేటప్పుడు బంగారంతో తయారుచేసిన సరికొత్త పాళీనే వాడాలి. అంతేకాని మేకు, బాల్‌పెన్ను, పెన్సిలు, స్కెచ్‌పెన్ను మొదలైనవి వాడరాదు. పెన్నులకు వాడే సిరా మన్నికైనదిగా ఉండాలి. అది పైన రాసేందుకు వీలైనదిగా ఉండాలి. బజారులో దొరికే సిరాను తీసుకోకూడదు. భూర్జపత్రం, కాగితం, వృక్షాల చెందిన ఆకులు, లోహాలకు సంబంధించిన పలుచనిరేకులు, స్ఫటికాలు, సాలగ్రామశిలలు, మణులు మొదలైన స్వచ్ఛమైన వస్తువులను యంత్రాల తయారీకి ఉపయోగించాలి. పురుగులు పట్టినవి, చిరిగినవి, విరిగినవి వంకరపోయినవి ఉపయోగించకూడదు. ఈ విషయాలను గుర్తుపెట్టుకోవడం అవసరం.

స్వచ్ఛత, పవిత్రత యంత్రసిద్ధికి ప్రథమసోపానం అని గ్రహించాలి.

యంత్రాన్ని ఇతరులచేత అనగా ఇతర శిల్పులచేత చెక్కించే పక్షంలో ఆధార వస్తువుమీద మొదటగా ఒక శుభముహూర్తాన తగిన వస్తువులతో రేఖాచిత్రం గీయించాలి. తరువాత యథాసమయంలో శిల్పి పనిముట్లను శుద్ధజలముతో ప్రక్షాళనచేసి గంధాక్షతలు చల్లాలి. శిల్పికి బొట్టుపెట్టి దక్షిణలు సమర్పించి ఖాద్య వస్తువులను ప్రసాదంగా ఇచ్చి ఆ తరువాత యంత్రాన్ని చెక్కించడం మొదలుపెట్టాలి.

యంత్రలేఖనం ప్రారంభించినప్పటినుండి యంత్రలేఖనానికి నిర్దేశించే విధివిధానాన్ని సక్రమంగా సంపూర్ణంగా పాటించాలి. ఇంకా ఈ క్రింద పేర్కొన్న విషయాలను కూడా దృష్టిలో ఉంచుకోవాలి.

1. యంత్రలేఖన వేళలో మౌనంగా ఉండాలి. ఇష్టదేవతా మంత్రాన్ని గాని యంత్రసంబంధమైన మంత్రాన్నిగాని భక్తిపూర్వకంగా స్మరించాలి.
2. సుఖాసనంలో కూర్చోవాలి. కర్మభేదాన్నిబట్టి ఇతరమైన ఆసనాలను కూడా ఉపయోగించవచ్చు.
3. ఎదురుగా ఒక బల్లగాని, పీటగాని, నలుచదరంగా ఒక పట్టాగాని ఉంచుకొని దానిమీద ఆధారవస్తువును ఉంచుకొని యంత్రలేఖనం ప్రారంభించాలి. మోకాలు

మీద, తొడలమీద ఉంచుకొని యంత్రాలు గీయడం నిషేధము.ఎందుకంటే నాభి క్రింది భాగాలన్నీ ఇలాంటి పనులకు పనికిరావు.

4. యంత్రలేఖనసమయంలో ధూపదీపాలు విధిగా ఉండాలి.

5. యంత్రలేఖనాన్ని ప్రారంభించడానికి ముందే సంధ్యావందనాది నిత్యకర్మానుష్ఠానాలన్నీ పూర్తిచేసుకోవాలి.

6. దిశ, జాము, తిథివార నక్షత్రాలు యోగం, చంద్రబలం, మంచిరోజు అన్నీ గమనించి యంత్రేఖనం ఆరంభించాలి.

7. మంచివస్త్రాలు ధరించాలి. చాకలిచేత ఉతికించినవి చిరిగినవి, పాతవి నలిగిపోయిన బట్టలు వాడరాదు. కుదిరినంతవరకు పట్టుబట్టలు, ఉన్నిపంచెలు, ఉత్తరీయాలు ధరించాలి.

8. యంత్రలేఖన వేళలో మంచి ఆలోచన చేయాలి తప్ప చెడు ఆలోచనలు చేయరాదు. తను చేపట్టిన ఈ పని విజయవంతమవ్వాలని, దైవకృప కలగాలని భావనచేస్తూ లేఖనాన్ని కొనసాగించాలి.

9. అనుచిత కార్యసిద్ధికి ప్రయత్నించరాదు.

Su-Kam

10. మరణసంబంధమైన, ఉచ్చాటన సంబంధమైన కర్మలనుండి ఎల్లప్పుడూ దూరంగా ఉండాలి. అలాంటి కర్మలను చేపట్టే ప్రక్రియల పరిణామాన్ని కర్తలు కూడా అనుభవించాల్సి ఉంటుంది.

11. ఈవిధంగా ఆసనాన్ని, ప్రదేశాన్ని అన్యసాధకోపయోగమైన నిర్దేశాలను తప్పక పాటించాలి.

12. యంత్రాన్ని భూమిమీద ఉంచాలి. అలాగే పరిశుద్ధంగా తయారుచేయాలి. దానిని సదా దైవస్వరూపంగా భావించి గౌరవించాలి.

13. యంత్రధారణలో పూజాదులలో లోకాచారపరంగా సూతకం వంటివి సంభవించి నప్పుడు యంత్రానికి పునః ధూపజపాదులు నిర్వర్తించి మంత్రజపంతో శుద్ధిచేయాలి.

సుధాసింధుమధ్యే మణిద్వీపరమ్యే.
సుకల్ప ద్రుమా కల్ప కాందబసత్రే.
స్ఫురత్స్వర్ణసింహాసనే రత్నపీఠే.
భవాంకే విష్మణ్ణాం భజామ్యన్నపూర్ణామ్.
- శ్రీశంకరభగవత్పాదులు